# ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్

గ్రామీణ పేదలు - ముఖ్యంగా అణగారిన వర్గాలు, అణిచివేతకు గురయ్యే షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 3268 గ్రామాల్లో ఈ ట్రస్టు కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టును విన్సెంట్ ఫెర్రర్, యానీ ఫెర్రర్ 1969 లో దీన్ని నెలకొల్పారు. దీని ప్రధాన కార్యాలయం రాయలసీమలోని అనంతపురం. ఇండియన్ రిజిస్ట్రేషన్స్ చట్టం 1908 కింద ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ ఇది. విద్య, మహిళలు, సామాజిక ఆరోగ్యం, హెచ్ఐవి, ఎయిడ్స్, ఆస్పత్రులు, సామాజిక ఆవాసాలు, పర్యావరణ ఇలా అనేక రంగాలకు సంబంధించి ఈ ట్రస్టు కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

వివిధ స్థాయిలకు చెందిన వృత్తి నిపుణులు, సాంకేతిక సిబ్బంది సహా 2221 మంది ఉద్యోగులు ట్రస్టు నిర్వహణలో పాలుపంచుకుంటున్నారు. సామాజిక ఆరోగ్య కార్యకర్తలు, సామాజిక టీచర్లుగా మరో 3037 మంది స్వచ్ఛంద సేవకులు ట్రస్టు బాధ్యతల్లో భాగంగా ఉన్నారు.

తీవ్రమైన పేదరికం, మానవ కష్టాలను నిర్మూలించడం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ప్రధాన లక్ష్యం. మానవులు- ప్రకృతి మధ్య సామరస్యం నెలకొల్పుతూ పర్యావరణహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ట్రస్టు కృషి చేస్తోంది. వికలాంగులకు సమాన అవకాశాలు కల్పిస్తూ నాణ్యమైన, గౌరవప్రదమైన జీవితం అనుభవించేందుకు వారు చేస్తున్న పోరాటానికి అండగా నిలవడం ట్రస్టు ముఖ్యోద్దేశాల్లో ఒకటి.

నిరుపేదలు, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వీలైనంత ఎక్కువ మంది పేదలకు సేవలందించడం, అత్యుత్తమంగా పని చేయడం అనే సూత్రాలు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టును నడిపిస్తున్నాయి.

విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్న సాక్షి ఎక్సలెన్స్ అవార్డును రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు అందుకుంటోంది.